




రైతులను తక్షణమే ఆదుకోవాలి.

ప్రజాశక్తి-పొదలకూరు: మిచాంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన మండల రైతుల్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ పొదలకూరు మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తుపాన్ నిమ్మ రైతుల్ని కోలుకోలేని దెబ్బ తీసిందన్నారు. అప్పు చేసి నిమ్మసాగు చేపట్టిన రైతుల బాధలు వర్ణనాతీతం. గ్రామాల్లో విద్యుత్ పునరుద్ధరణ విషయమై అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. ఇప్పటికీ నాలుగు రోజులైన అయ్యగారిపాలెం, చెర్లోరెడ్డిపల్లి గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాలు అంధకారంలోనే ఉన్నాయన్నారు. విద్యుత్ లేకపోవడంతో తాగునీటికి నానాయాతనలు పడాల్సి వస్తోందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిమ్మ, వరి పంట నష్టం పై స్పష్టమైన అంచనాలు సిద్ధం చేసి, రైతులను తక్షణమే ఆదుకోవాలని కోరారు.



పంటను పరిశీలిస్తున్న దృశ్యం

అంచనాలకు అందని అపార నష్టం..!

..70 వేల ఎకరాల్లో వరి, నారుమళ్లు ధ్వంసం
..విద్యుత్ శాఖకు రూ.411 కోట్ల నష్టం
..అంధకారంలో అనేక ప్రాంతాలు

మిచాంగ్ తుపాన్ బీభత్సం సృష్టించింది. అంచనాలకు అందని అపార నష్టాన్ని మిగిల్చింది. బుధవారం వివిధ శాఖలు ప్రాథమిక అంచనా తయారు చేశారు. వేలాది కోట్ల నష్టం జరిగినట్లు తేలింది. ప్రధానంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. 60 వేల ఎకరాల్లో నారుమళ్లు, 10 వేల ఎకరాలు వరి పంట దెబ్బతిన్నట్లు తెలిసింది. ఇప్పటికీ జిల్లా వ్యాప్తంగా నీళ్లలోనే పంటలు ఉండి కుళ్లిపోతున్నాయి. విద్యుత్ రంగానికి తీవ్రంగా నష్టం జరిగింది. సుమారు రూ.411 కోట్ల నష్టపోయారు. ఇతర రాష్ట్రాలను సిబ్బందిని తీసుకొని కరెంట్ పునరుద్ధరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్అండ్‌బి రోడ్లు, మున్సిపాలిటీ రోడ్లు, ఇరిగేషన్ తదితర శాఖలు ప్రాథమిక అంచనాలు తయారు చేశారు. అంచనాలు తయారు చేయడానికి అధికారులు తినమక పడుతున్నారు.



ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మిచాంగ్ తుపాన్ మిగిల్చిన నష్టం అంచనాలకు అందడం లేదు. అధికారులు ప్రాథమిక అంచనాలు తయారుచేస్తున్నారు. జిల్లాలోని 38 మండలాల్లో 19 మండలాల్లో తుపాన్ ప్రభావం ఉంది. వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం సుమారు 70 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. 1200 హెక్టార్లలో నారుమళ్లు దెబ్బతిన్నాయి. ఎకరా నారు సుమారు 50 ఎకరాల చొప్పున సుమారు 60 వేల ఎకరాల్లో నష్టం జరిగినట్లు తెలిపారు. 3500 హెక్టార్ల సుమారు 10 వేల ఎకరాల్లో వరి నీట మునిగింది. ఇంకా అనేక చోట్ల నీటిలో పంట ఉండడంతో పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారులు లెక్కలు తయారుచేశారు. తక్షణ సాయం కింద నేటి నుంచి రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయనున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి తెలిపారు. 45 ఇళ్లు దెబ్బతిన్నాయి. 8,529 మంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు.144 రిలీఫ్ క్యాంప్‌లు నిర్వహించారు. భోజనం, వసతి కల్పించినట్లు అధికారులు తెలిపారు.505 కిలో మీటర్ల ఆర్అండ్‌బి రోడ్లు, దెబ్బతిన్నాయి. రోడ్లకు గండ్లు పడడంతో సుమారు రూ. 374 కోట్లు నష్టం జరిగిందని అంచనా వేశారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైయినేజీ, స్కూల్స్, రూ.2.84 కోట్లు నష్టం జరిగింది. మైనర్ ఇరిగేషన్ శాఖలో 85 చెరువులు దెబ్బతిన్నాయి. సుమారు రూ.18.50 కోట్లు నష్టం జరిగినట్లు అంచనా వేశారు. మత్స్యశాఖకు భారీ నష్టం జరిగింది. రొయ్యలు, చేపలు చెరువులు, బోట్లు, వలలు, దెబ్బతిన్నాయి. సుమారు రూ.10.98 కోట్లు అంచనా తయారు చేశారు. విద్యుత్ శాఖకు అపార నష్టం జరిగింది. సుమారు రూ.411 కోట్లు అంచనా వేశారు. 33 కెవి 142, 11 కెవి ఫీడర్స్ 1040, 33-11 కెవి పోల్స్ 273, 11 కెవి పోల్స్ 1021, ఎల్‌టి పోల్స్ 1635, దెబ్బతిన్నాయి.

మంత్రి కాకాణి పరిశీలన

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బుధవారం పర్యటించారు. వెంకటాచలం మండలం, తిరుమలమ్మపాళెం, తిక్కవరప్పాడు, గుడ్లూరు వారి పాళెం, తదితర ప్రాంతాల్లో పొలాలు, ట్రాక్టర్‌పై వెళ్లి చూశారు. ఒక్కో కుటుంబానికి రూ.2500 ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు. బ్రహ్మదేవి, ముత్తుకూరు ఎన్ఎస్ కాలనీ, సర్వేపల్లిలోని పలు ప్రాంతాల్లో మంత్రి వెళ్లి బాధితులను ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్‌లో అధికారులతో తుపాన్ సాయం పై చర్చించారు. ప్రత్యేక అధికారి హరికిరణ్, కలెక్టర్ హరినారాయణన్, విద్యుత్‌శాఖ సిఎండి భక్తవత్సలబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి బాధితుల కష్టాలు పట్టడం లేదు..!

..కేంద్రం తక్షణం రూ.5వేల కోట్లు ఇవ్వాలి
..పంట నష్ట పరిహారం ప్రకటించాలి
..తుపాన్ బాధిత ప్రాంతాల్లో సిపిఎం నేతల పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

" ప్రభుత్వానికి తుపాన్‌లో దెబ్బతిన్న బాధితుల కష్టాలు పట్టడం లేదని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే ప్యాలెస్ నుంచి బయటకు వచ్చి బాధలు, కష్టాలు చూడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు కోరారు. బుధవారం నెల్లూరు జిల్లా లోని మిచాంగ్ తుపాన్ బాధిత ప్రాంతాల్లో ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమామహేశ్వరావు, జిల్లా కార్యదర్శి మూలం రమేష్, మాదాల వెంటేశ్వర్లుతో కలిసి పర్యటించారు. నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం గాంధీ గిరిజన కాలనీ, భగత్ సింగ్ కాలనీల్లో పర్యటించారు. తమను ఎవరూ ఆదుకోలేదని, కనీసం కరెంట్, మంచినీటి సదుపాయం లేదని, ఆహారం కూడా అందలేదని వివరిం చారు. మూడు రోజుల నుంచి కరెంట్ ఇవ్వలేదని, పిల్లలు, పెద్దలు ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉందని బాధి తులు వివరించారు. తుపాన్‌ల్లో ఇప్పటి వరకు తమ వద్దకు ఎవరూ రాలేదని, సిపిఎం నేతలు వచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. తాము పడుతోన్న ఇబ్బందులను సిపిఎం నేతలకు తెలిపారు. నీళ్లలో దిగి దగ్గరకెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిపి గూడూరు మండలం నరుకూరు ప్రాంతంలో పర్యటించారు. తుపాన్ కారణంగా దెబ్బతిన్న నారు మళ్లు, వరినాట్లను పరిశీలించారు. రైతులతో కలిసి పొలంలోకి దిగారు. అక్కడ దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను పరిశీలించారు. పంటకు ఎంత ఖర్చుపెట్టారు ప్రభుత్వం నుంచి ఏమైనా సాయం అందిందా? వివ రాలు అడిగి తెలుసు కున్నారు. తమను ఇప్పటి వరకు ఎవరూ పరామర్శించలేదని, కనీసం పట్టించుకోలేదని నాయకులు తెలిపారు. సిపిఎం నేతలు నరుకూరులో బాధితులకు మంచినీటి సరఫరా చేయడాన్ని ఆయన అభినందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని ఆర్‌డిఎఫ్ కాలనీ, జక్కా వెంకయ్య, ఇందిరమ్మ కాలనీలతో పాటు, కొత్తూరులోని వైఎస్ నగర్‌లో సిపిఎం నేతలతో కలిసి పర్యటించారు అన్నిచోట్ల ప్రజలు తమ బాధలను నేతలకు చెప్పుకున్నారు. కనీసం కరెంట్ కూడా సరఫరా చేయలేదని, డ్రెయినేజీ, రోడ్లు కనీసం సదుపాయాలు లేనికారణంగా ప్రతిసారి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఎన్ని సార్లు చెప్పినా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని, మీరైనా న్యాయం చేయాలని కోరారు. తప్పకుండా ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని బాబురావు తెలిపారు. ఆయన వెంట సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కె మస్తాన్‌బీ, కె. అజయ్‌కుమార్, నెల్లూరు రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, వీర్ల శ్రీనివాసులు, కొండా ప్రసాద్, కండే కోటేశ్వర రావులున్నారు.

కేంద్రం తక్షణ సాయం అందించాలి

కేంద్ర ప్రభుత్వం తుపాన్‌తో దెబ్బతిన్న రాష్ట్రానికి తక్షణ సాయం కింద రూ.5 వేల కోట్లు విడుదల చేయాలని సిహెచ్ బాబురావు డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు తక్షణ సాయం కింద రూ.200 కోట్లు ఇవ్వాలన్నారు. పంట నష్టం వేయడానికి కేంద్ర బృందాలు పర్యటించాల్సిన అవసరం ఉందన్నారు. దెబ్బతిన్న ఇళ్లు, రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు రూ.25 వేలు, పాక్షికంగా ఉంటే రూ.10 వేలు, నీటిలోఉంటే రూ.5 వేల చొప్పున సాయం చేయాలన్నారు. ప్రతి కుటుంబానికీ బియ్యం, నరుకూరుకు సరఫరా చేయాలి కోరారు. రైతుల తీవ్రంగా నష్టపోయారని, ఎకరానికి కనీసంగా రూ.30 నుంచి రూ.50 వేల సాయం చేసినా సరిపోదన్నారు. విత్తనాలు ఇవ్వడంతోపాటు, రైతులను ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే బాధితులను కలుపుకొని



భగత్‌సింగ్ కాలనీలో సిపిఎం నాయకులు



నరుకూరులో దెబ్బతిన్న మొక్క జొన్నను పరిశీలిస్తున్న నాయకులు

పొగాకు పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు రెండవ పొగాకు వేలం కేంద్రం వేలం నిర్వహణ అధికారి కె. రాజగోపాల్ రెడ్డి మిచౌంగ్ తుఫాన్ ప్రభావితం పొగాకు పంటను బుధవారం పరిశీలించారు. వారు పోకురు,కునిపాలెం శాఖవరం, విఆర్ కోట, తిమ్మరెడ్డి పాలెం, వలేటివారిపాలెం తదితర గ్రామాల్లో పొగాకు పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు పలు సూచనలు చేశారు.మొదటగా పంట వేసిన పొలాలలో నీరు లేకుండా చూడాలి. వీలైనంత త్వరగా పొలంలో మురుగు నీటివసతి కల్పించి నీరు నిలవకుండా చూడవలెను. లేత తోటలలో చనిపోయిన మొక్కల స్థానంలో మరల మొక్క వేసేటపుడు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 50శాతం(బ్లైటాక్స్) 20 గ్రా మందును 10 లీ నీటిలో కలిపి మొక్క పాదులల్లో పోసి నాటుకోవడం మంచిది. వర్షము ఆగిన తరువాత మొక్కల మొదలులో గాని వీలైతే గసిక వేసి ఎకరాకు 25 కేజీల అమ్మోనియం సల్ఫేట్ వేసుకోవాలి. 1శాతం పొటాషియం నైట్రేట్ అనగా 100 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపిన ద్రావణాన్నిమొక్కలపై వీలైనంత త్వరగా పిచికారి చేయాలి. పొలాలు ఆరిన వెంటనే అంతర సేద్యము చేసినట్లయితే మొక్క వేరువ్యవస్థకు గాలి ప్రసరణ జరిగి మొక్కకు కావలసిన పోషకాలు అంది పెరుగుదలకు తోడ్పడుతుంది.వర్షాలు ఆగిన తరువాత పోగతోటలలో తెగుళ్ళు సోకటానికి ఆస్కారం ఉంటుంది.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు: ఇటీవల వచ్చిన తుపాన్ కారణంగా కందుకూరు నియోజకవర్గంలో పొగాకు ,మిర్చి,మినుము,సపోటా పంటలు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటలను సిపిఎం ప్రతినిధి బందం ఉలవపాడు,వలేటివారిపాలెం మండలాలలోని పలు గ్రామాలను బుధవారం దెబ్బతిన్న పంటలను పరిశీలించింది. ఉలవపాడు మండలంలో కోటిరెడ్డిగుంట, తిరుపతి కుంట గిరిజన కాలనీలను పరిశీలించారు. వలేటివారిపాలెం మండలంలోని నలదలపూరు పంట పొలాలను సందర్శించి పరిశీలించారు. కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రం, వలేటివారిపాలెం,కందుకూరు మండలాలలో పొగాకు, మిర్చి, మినుము పంటలు దెబ్బతిన్నాయి. ఉలవపాడు మండలంలో సపోటా తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని దెబ్బతిన్న పొగాకు,మిర్చి పంటలకు ఎకరాకు 50 వేలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, మినుము పంటకు ఎకరాకు 20 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది.ముంపు ప్రాంతాలలో పర్యటించిన సిపిఎం బందంలో సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయకులు జీ.వెంకటేశ్వర్లు, జీవీబీకుమార్, ఉలవపాడు,వలేటివారిపాలెం మండల నాయకులు ఎస్. డి. గౌస్ భాషా, దువ్వూరి. జాన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.యం.రాయుడు,రైతు ప్రతినిధులు కల్లూరి. శ్రీనువాసులు,నేలపాటి. శ్రీహరి, కోలా పెద్దమాల్యాద్రి తదితరులు ఉన్నారు.





తుపాన్ బాధిత రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: తుపాన్ లో నష్టపోయిన బాధిత రైతుల్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర బందం డిమాండ్ చేసింది. బుధవారం మండలంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. ఉమామహేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె మస్తాన్‌బీ, మండలంలోని నరకూరు, పేడూరు గ్రామాలలోని పంట పొలాల్లో పర్యటించింది. తుఫాన్ కారణంగా నీట మునిగిన పొలాల్లో దిగి పంట నష్టం ఎంత మేర జరిగింది అని వారు రైతులను తెలుసుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ తుఫాను కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలనీ తెలిపారు. ప్రభుత్వ తుఫాను సహాయక బందాలు వెంటనే గ్రామాల్లో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి రైతులకు సకాలంలో విత్తనాలు, నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలి వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, మండల కమిటీ సభ్యులు మారు బోయిన రాజా, రైతు సంఘం మండల కార్యదర్శి వేగూరు శంకరయ్య, ఆటో యూనియన్ అధ్యక్షులు నాశిన పరశురామయ్య, రఘు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం. వెంకటశేషయ్య, రైతులు రఘురామయ్య, శ్రీహరి, గణేష్, మస్తానయ్య ,రామ య్య, వెంకట రమణయ్య మధు తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడులో

మండల కేంద్రం మైన ఉలవపాడులో మండలప్రజా పరిషత్ కార్యాలయంలో మిచాంగ్ తుఫాన్ బాధితులకు సహాయార్థంగా బుధవారం సాయంత్రం కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహేందర్ రెడ్డి బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు ,నగదును పంపిణీ చేశారు.కార్యక్రమంలో తహాశీల్దార్ ఆర్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ ఎల్ చెంచమ్మ ,మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్ ఖాదర్‌బాషా, కెసిఎస్ కన్వీనర్ ధనకోటి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాల సింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని వివిధ గ్రామాలలో మిచౌంగ్ తుపాన్ వల్ల కురిసిన అధిక వర్షాలకు రబీ సీజన్లో వేసిన పంటలను కందుకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు పి అనసూయ మండల వ్యవసాయాధికారి వి రాము మహదేవపురం , పలుకూరు,ఓగూరు గ్రామాలను పరిశీలించి తగు సూచనలు,జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.మినుము 760 ఎకరాలు, శనగ 825 ఎకరాలలో ప్రస్తుతం సాగు చేసి ఉన్నారు. పొలంలో నీరు నిల్వ ఉండకుండా సాధ్యమయినంతవరకు త్వరగా కాలువలు ఏర్పాటు చేసి నీరు బయటకు పంపాలన్నారు. ప్రస్తుతం మినుము పంట శాఖీయ దశ నుండి కాయ ఏర్పడు దశ నుండి,గింజ బలపడే దశలో ఉన్నది. కావున బూడిద తెగులు సోకకుండా మైక్లోబుటాలిన్ 200 గ్రాములు మరియు 19:19:19 ఒక కేజీ ఎకరానికి పిచికారి చేయాలి అని అన్నారు. పూత బాగా వచ్చేందుకు ప్లానోఫిక్స్ 45 మి.లీటర్ ఒక ఎకరానికి పిచికారి చేయాలి అని అన్నారు. మండలంలో శనగ పంట 116 ఎకరాలలో పూర్తిగా నష్టం కలిగినది,అని, అందుకు 80 శాతం రాయితీతో విత్తనాలు ఇచ్చుటకు పై అధికారులకు నివేదిక సమర్పించామని మండల వ్యవసాయాధికారి రాము తెలియజేశారు. పై కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎస్కె నసీర్ బాషా,ఎం నాగరాజు,కె శరత్ కుమార్, గుళ్ల శ్రీనివాసులు, పలుకూరు ఎంపీటీసీ స్వర్ణ పున్నయ్య,ఈదర రమేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



పునరుద్ధరణ పనులు వేగవంతం


ప్రజాశక్తి నెల్లూరు సిటీ: తుపాన్ ప్రభావంతో నెల్లూరు నగరం అతలాకుతలం అయింది. నగరమంతా నీటిమయంతో పాటు లెక్కలేనన్ని వక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో జనజీవనం స్తంభింప పోయింది. నగరపాలక కమిషనర్ వికాస్ మర్మత్ యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా పనులు చేయిస్తూ బిజీబిజీగా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆస్తి నష్టం అంచనా వేయడంతోపాటు పునరావాస ప్రజలకు సౌకర్యాల గురించి ఆరా తీశారు.స్థానిక మాగుంట లేఅవుట్ అండర్ బ్రిడ్జి వద్ద జెసిబి యంత్రాల సాయంతో జరుగుతున్న పూడికతీత, వరద నీరు తొలగింపు పనులను అధికారులతో కలిసి కమిషనర్ బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ బ్రిడ్జిలలో చేరిన వరద నీటిని మోటార్ల సహాయంతో ఎప్పటికప్పుడు తోడి వేస్తున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దుర్భరస్థితిలో తుపాన్ బాధిత ఎస్‌టిలు

ఆదుకున్న టీడీపీ అధ్యక్షులు సన్నారెడ్డి..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తుపాన్ ధాటికి దుర్భర పరి స్థితిలో కొట్టుమిట్టాడుతున్న గిరిజనులను మండల టీడీపీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆదుకొని తన పెద్ద మనస్సును చాటుకొన్నారు. వివరాల్లోకి వెళి తే...ఈ నెల 4వ తేదీ ఉగ్రరూపం దాల్చిన మిచౌంగ్ తుపాన్ దాటికి మండలంలోని వరకవిపూడి పంచాయతీకి చెందిన గిరిజనులు బతుకులు అతలాకుతం అయ్యాయి. మూడురోజుల పాటు ఆహారం లేక ఇబ్బంది పడుతున్న సమాచారాన్ని సురేష్ రెడ్డి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లారు. చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సన్నారెడ్డి సురేష్ రెడ్డి బుధవారం మిచౌంగ్ తుపాను బారిన పడిన గిరిజన కాలనీ లను సందర్శించి వాళ్ల దుస్థితిని చూసి తీవ్ర కలత చెందారు. సురేష్ రెడ్డి సొంత నిధులతో దాదాపు 400 గిరిజన కుటుంబాలకు స్వయంగా ఆహారం వడ్డించి ధైర్యం చెప్పారు. ఎటువంటి ఆపద వచ్చినా, ఇబ్బంది కలిగిన ఆదుకొనేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సురేష్ రెడ్డి గిరిజనులకు భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో వరకవిపూడి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చాకిచర్లలో సభ

ప్రజాశక్తి ఉలవపాడు: మండలంలోని చాకిచెర్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం వికసిత్ భారత సంకల్ప యాత్ర వాహనం విచ్చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ ఎల్ చెంచమ్మ పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అన్ని అందుబాటులో ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచి విజయమ్మ,చాకిచెర్ల వైద్యాధికారిణి సింధు ప్రియా, పశు వైద్యాధికారిని ఎస్కె నజ్మా ,ఏపీఓ వెంకటేశ్వర్లు, ఏపిఎం నవీన్, ఉద్యానవన శాఖ అధికారిని బి జ్యోతి , వ్యవసాయ శాఖ తిరుమల జ్యోతి, ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్, వెల్ఫే అసిస్టెంట్ బాలకష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎంఎల్ఏ పరామర్శ

ఉలవపాడు-ప్రజాశక్తి : చాకిచర్ల గ్రామంలో మిచాంగ్ తుఫాన్ తీవ్రతకు దెబ్బతిన్న తీర ప్రాంత గ్రామల వారిని, తుపాన్ షెల్టర్ పున రావాస కేంద్రా లను బుధ వారం కందు కూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధి తులను అధికారులు భోజన వసతులు కల్పించారు. వివరాలను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో మధు రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన దంపతులకు రాజేష్ ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని ఎస్‌విఎస్ ఫంక్షన్ హాల్లో ఎస్‌బిఐ రిటైర్డ్ మేనేజర్ పిన్నంరాజు ప్రభాకర రావు – వసంతల కుమార్తె శర్వాణి దివ్య జోత్స్న –"కౌశిక్‌ల వివాహ వేడుకకు ఇంటూరు రాజేష్ హాజర య్యారు. నూతన దంపతులను ఆశీర్వదించారు.

పంటల పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని మహాదేవ పురం గ్రామంలో శనగ , మినుము పంటలను సహాయ వ్యవసాయ సంచా లకులు పి. అనసూయ మండల వ్యవసాయా ధికారి వి.రాము పరిశీలించారు .రైతులకి సలహాలు, సూచనలు వారు ఇచ్చారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు: మూడు రోజులుగా తుపాను కారణంగా తీవ్రంగా ఇబ్బందులు పడి కందుకూరులోని పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న వారికి ప్రభుత్వం 24 గంటలు దాటక ముందే ఆర్థిక సహాయం తో పాటు నిత్యావసర వస్తు వులను పంపిణీకి శ్రీకారం చుట్టిందని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. కందుకూరు మున్సిపల్ కార్యాల యంలో బుధవారం నిర్వాసితులకు నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయాన్ని మహీధర్ రెడ్డి పంపిణీ చేశారు. 171 కుటుంబాలలోని 391 మందికి మూడు లక్షల రూపాయలు సహాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

పలుచోట్ల అంబేద్కర్‌కు నివాళులు




ప్రజాశక్తి-కందుకూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సిపిఎం కందుకూరు పట్టణ కమిటీ సీనియర్ సభ్యులు డి రామ్మూర్తి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌ఎ గౌస్, మండల కార్యదర్శి జి వి కుమార్, సిఐటియు నాయకులు పి నరసింహం పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు.

ఉలవపాడు: అంబేద్కర్‌మండల కేంద్రమైన ఉలవపాడులో డాక్టర్ బాబాసాహెబ్ బి ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పలువురు వైసిపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాలసింగారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, జెసిఎస్ కన్వీనర్ వెంచర్ల ధనకోటి, వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజిల్, హెచ్ డి సి నెంబర్ అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, వేమిరెడ్డి కష్ణారెడ్డి, రాంబ్రహ్మం, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు: స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు జరిగాయి. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.


టిడిపి కార్యాలయంలో

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను కందుకూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు , అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, నాయకులు చిలకపాటి మధుబాబు, వడ్డెళ్ళ రవిచంద్ర, సవిడిబోయిన వెంకటకష్ణ, మనికే మాల్యాద్రి, లింగాబత్తిని మాల్యాద్రి, దాసరి ప్రమోద్, మచ్చ మనోహర్, గుమ్మ శివ, షేక్ ఫిరోజ్, ఫాజిల్ ఇతర నాయకులు పాల్గొన్నారు...



అంబేద్కర్‌కు ఎంఎల్ఏ నివాళి

ప్రజాశక్తి-కందుకూరు: సమ సమాజ స్థాపనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లక్ష్యం సమసమాజ స్థాపన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లక్ష్య మని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 67.వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.




ప్రజాశక్తి-కలువాయి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహం ప్రాంగణంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమంలో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నెల్లూరు జిల్లా అధ్యక్షులు నిజమాల ప్రసాద్ మాట్లాడుతూ దేశ ప్రజలందరికీడాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాంఘిక సమానత్వం, రాజకీయ సమానత్వం ఆర్థిక సమానత్వం కావాలని సూచించారన్నారుకార్యక్రమంలో మండల అధ్యక్షులు రేవూరి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, మంగళ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధ రాత్రి మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

పెనుగాలులు, భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించడంతో తుపాన్ బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు ఇలా వున్నాయి. ఈ నెల 4వ తేదీ రాత్రి పెనుగాలులు, భారీ వర్షంతో మిచౌంగ్ తుపాన్ సష్టించిన విధ్వంసం మండలం అతలాకుతలం అయ్యింది. పరిస్థితి తెలుసుకొన్న మంత్రి గోవర్ధన్ రెడ్డి మండలంలోని కోడూరు, పేడూరు తదితర పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తుపాన్ సష్టించిన బీభత్స పరిస్థితులను జిల్లా గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు, మండలపార్టీ అధ్యక్షుడు ఉప్పల శంకరయ్య గౌడ్, కోడూరు రంగారెడ్డి, వరిగొండ విష్ణు మోహన్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తిక్కవరపు సనత్ కుమార్ రెడ్డి, తూపిలి ఉదయ్ కుమార్ రెడ్డి తదితరులు మంత్రి కాకాణి దష్టికి తీసుకెళ్లారు. ఆది అర్ధరాత్రి సమయం అని ఆలోచించకుండా, ఏ మాత్రమూ ఆలస్యం చేయకుండా మంత్రి తుపాను భాధితుల పునరవాస కేంద్రాలలో పర్యటించారు.



వివరాలు తెలుసుకుంటున్న మంత్రి కాకాణి

పొట్టేపాలెం కలుజు సర్వీసు రోడ్డు నిర్మించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : పొట్టేపాలెం కలుజు వద్దనున్న సర్వీసు రోడ్డుకి పడిన గండ్లను పూడ్చి మండలంలోని ప్రయాణీకుల ప్రయాణించేందుకు సౌకర్యం కల్పించాలని సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు డిమాండ్ చేశారు. మిచాంగ్ తుపాను సందర్భంగా 3,4,5 తేదీలలో కురిసిన భారీ వర్షాలకు నెల్లూరు చెరువు కు వచ్చిన వరదలకు పొట్టేపాలెం కలుజు విపరీతంగా ప్రవహిస్తుండంతో పక్కన వేసిన సర్వీసు రోడ్డు కు రెండు చోట్ల గండ్లు పడి మండలంలోని 14 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయినవి. ప్రధానంగా ఆటోలలో వచ్చేవారు ద్విచక్ర వాహనాలలో ప్రయాణించే వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం మీద నెల్లూరుకు పోయి తిరిగి రావలసి వస్తున్నది. దీనితో హాస్పిటల్ కి వెళ్లాలన్నా, పెళ్లిళ్లకు వెళ్లాలన్నా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. సమయానికి చేరుకోలేకపోతున్నారు. కాబట్టి అధికారులు ప్రజా ప్రతినిధులు దీనిపై స్పందించి యుద్ధ ప్రాతిపదికన పొట్టేపాలెం కలుజు వద్దనున్న సర్వీసు రోడ్డుకి పడిన గండ్లను పూడ్చి మండలంలోని ప్రయాణికులు ప్రయాణించేందుకు సౌకర్యం కల్పించాలని సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు కోరారు.

రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతు సంఘం మండల కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : మిచాంగ్ తుపాను కారణంగా వెంకటాచలం మండలం పరిధిలోని కొన్ని ప్రాంతాలలో రైతులు వేసిన నారుమళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, మరి కొన్ని ప్రాంతాల్లో పైర్లు నీట మునిగిపోయాయని ఈ నేపథ్యంలో దెబ్బతిన్న నారుమళ్లకు, పైర్లకు నష్ట పరిహారం అందజేయాలని రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకట కృష్ణయ్య డిమాండ్ చేశారు. 3తేదీ నుండి నిర్విరామంగా వచ్చిన తుఫాను కు వెంకటాచలం మండలంలో రైతులు వేసిన నారు మళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మరి కొన్ని చోట్ల రైతులు వేసిన నారుమళ్లు నీట మునిగి పాచిపోతున్నాయన్నారు. రైతులకు తీవ్ర నష్టం చేకూరిందన్నారు. జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి దెబ్బతిన్న నారుమళ్లకు, నారువేసేందుకు ఉన్నటువంటి పైర్లను ప్రభుత్వం ఎన్యూమరేషన్ చేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వరి విత్తనాలు ఉచితంగా అందజేయాలన్నారు. తుఫాన్ కారణంగా నీట మునిగిన పంటలకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం అందజేసి మండలం లోని రైతులను ఆదుకోవాలని రైతు సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

సాగునీరందించాలని వినతి

ప్రజాశక్తి-సంగం : తమకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కార్యాలయంలో కావలి కాలువ ఆయకట్టు రైతులు బుధవారం తహశీల్దార్ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. తుఫాన్ ప్రభావంతో సోమశిలకు భారీగా వరద నీరు చేరుతున్నందున కావలి కాలువ ఆయకట్టు కింద ఉన్న ఐదు గ్రామాల రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమస్యను పైఅధికారులకు తెలియజేస్తామని తహశీల్దార్ నాగరాజు రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఐఎబి తీర్మానం ప్రకారం అధికారులు డెల్టా కింద రైతులకే సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. ఐఎబి తీర్మానం సమయంలో సోమశిలలో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున తాము కూడా పంటలు వేసుకోకుండా ఆగిపోయామన్నారు. కానీ రెండు మూడు రోజులు తుఫాన్ ప్రభావంతో జిల్లాలో పలు చెరువులు సోమశిలకు వరద నీరు చేరుతుండడంతో కావలి కాలువ ఆయకట్టుకు కూడా సాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

20నుంచి నిరవధిక సమ్మె

- మండల విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం అందజేత



ప్రజాశక్తి-కావలి రూరల్ : సమస్యల పరిష్కారం కోసం 20వ తేదీ నుండి నిరవధిక సమ్మెను చేపడుతున్నట్లు మండల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం మండల విద్యాశాఖ అధికారులు బి.గోవిందయ్య, సిహెచ్ వెంకటసుబ్బయ్యకు మండలంలో పనిచేసే సిఆర్ఎంటిఎస్, ఎంఐఎస్, పిటిఐఎస్, డిఎటిఓ, ఎంట్రీఆపరేటర్స్, ఐఇఆర్టిఎస్, మెస్సెంజర్స్, కెజిబివి, అకౌంటెంట్స్, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి వివిధ శాఖలలో జిల్లా, మండల స్థాయిలో వివిధ రంగాలకు చెందిన కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని తాము అధికారంలోకి రాగానే క్రమబద్ధీకరిస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఒకటో తేదీ నాటికి జీతాలు అందిస్తామని వాగ్దానం చేశారన్నారు. మా చేత ఓట్లు వేయించుకొని గెలిచి నేడు అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు అవుతున్నా ఇంతవరకు తమకు ఉద్యోగ భద్రత కల్పించలేదని తెలిపారు. ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదని తెలిపారు. వెట్టిచాకిరి ఎక్కువైందని, అందరూ ఉద్యోగుల కన్నా ఎక్కువ పని చేస్తున్నా అతి తక్కువ జీతంతో బతుకుతున్నామన్నారు. ఇప్పుడు తమ హక్కులు సాధించుకోవడానికి 20వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయడానికి రాష్ట్రంలోని సమగ్ర శిక్షల్లో కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న 25వేల మంది ఉద్యోగులు అన్ని శాఖల వారు జేఏసీగా ఏర్పడి కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగా 11వ తేదీన చలో అమరావతి కార్యక్రమాన్ని కూడా చేపడుతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో బుజ్జయ్య, మంజు భార్గవి, రామారావు, మాధవరావు ప్రసన్నకుమార్, రజనీకాంత్, సీనయ్య, నాగలక్ష్మి శ్రీలత, మమత, దేవసేన, తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కొడవలూరు : కేంద్ర ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, వీటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ పి.సుబ్రమణ్యం కోరారు. బుధవారం మండలంలోని రామన్నపాలెంలో వికసిత భారత్ సంకల్పయాత్రను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించి వాటిని వంద శాతం సద్వినియోగం చేసుకొనేలా చేసేందుకే వికసిత భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్ ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రూ.13 వేల కోట్లతో విశ్వకర్మ యోజన కార్యక్రమం అమలవుతోందని తెలిపారు. అనంతరం డ్రోన్ ద్వారా పొలాల్లో మందులు పిచికారి చేయడాన్ని ప్రయోగాత్మకంగా చేసి చూపారు. ఎంఇఒ జి.వసంతకుమారి, ఎపిఎం ఎస్.యల్లారెడ్డి, వైసిపి నాయకులు కాకి శ్రీనివాసులు, పి.సాయిమోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి డి.సురేష్ కుమార్, రాఘవేంద్రరావు, మురళీకృష్ణ, మహేంద్ర పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి : డిసెంబర్ 17వ తేదీన నిర్వహించనున్న "కాపుల ఆత్మీయ సమ్మేళనం" బ్రోచర్ ను బుధవారం ఆవిష్కరించారు. పట్టణంలోని దేవరకొండ శ్రీనివాసరావు వాటర్ప్లాంట్ వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రముఖ రియల్టర్, కాపు నేత వేముల చెన్నకేశవులు నాయుడు బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ డిసెంబర్ 17వ తేదీ ఆదివారం కావలి పట్టణం పెంకుల ఫ్యాక్టరీ సమీపంలోని యేటూరి కల్యాణ మండపంలో కాపుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ శ్రీనివాసరావు, సమ్మును వెంకటసుబ్బయ్య, వేముల చెన్నకేశవ నాయుడు, సాదు శ్రీధర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వరరావు, పసుపులేటి బాబురావు, తోట వెంకటేశ్వర్లు, రైల్వే ప్రసాదరావు, మన్నంగిదిన్నె ప్రసాద్, పొన్నెపల్లి సారధి, కాపు సోదరులు పాల్గొన్నారు.

9 నుంచి కులగణన సర్వే



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు కులగణన సర్వే నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఐజాక్ ప్రవీణ్ తెలియజేశారు. బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ఆయన ఛాంబర్ లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 9వ తేదీ నుండి 18వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సర్వే నిర్వహిస్తారని తెలిపారు. సర్వే ఇప్పుడు గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి సర్వే నిర్వహిస్తారన్నారు. సర్వే సమయంలో మండలస్థాయి అధికారులు పర్యవేక్షణ అధికారులుగా నియమించామన్నారు. సర్వే పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తిచేయడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.

17వ డివిజన్లో వైసిపి నాయకులు పర్యటన

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్ : మూడు రోజులుగా కురిసిన తుఫాను నేపథ్యంలో 17వ డివిజన్లో బుధవారం ఆ డివిజన్ కార్పొరేటర్ వేనాటి సుధాకర్ రెడ్డి కలిసి పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్ పర్యటించారు. ఈ సందర్భంగా తుఫాను ప్రభావంతో నీటి మునిగిన ఇళ్లు జాబితా, దెబ్బతిన్న ఇళ్ల జాబితాలను తయారు చేసే పనిలో నాయకులు నిమగ్నమై ఉన్నారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు గోపి, వెంకటేష్, ఉదయ భాస్కర్, మధు, మల్లి, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

24వ డివిజన్లో : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో మిచాంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాలు వైసిపి నాయకులు ముమ్మరం చేశారు. డివిజన్లోని ఇందిరమ్మ కాలనీలో ఇళ్లల్లో నుంచి నీటిని తొలగించేందుకు జెసిబీల ద్వారా ప్రత్యేక కాలువలు ఏర్పాటుచేసి సహాయక కార్యక్రమాలను చేపట్టారు. మురళి యాదవ్, నీళ్ల సునీల్ యాదవ్, జనార్ధన్ సుందర్ రెడ్డి, నాయకులు రామలింగారెడ్డి, జగదీష్ రెడ్డి, చిట్టెమ్మ విష్ణు కాలనీలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

యుద్ధప్రాతిపదికన సహాయకచర్యలు చేపట్టాలి

- బాధితులందరికీ నష్టపరిహారం అందజేయాలి
- సిపిఎం రాష్ట్ర నాయకత్వం డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు

మిచాంగ్ తుపాన్ బాధితుల సహాయక చర్యలు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపట్టాలని, బాధితులందరికీ నష్టపరిహారం అందజేయాలని సిపిఎం రాష్ట్ర నాయకత్వం డిమాండ్ చేసింది. బుధవారం నగర నియోజకవర్గ పరిధిలోని తుపాన్ బాధిత ప్రాంతాలైన 53వ డివిజన్ గాంధీగిరిజన కాలనీ, 54వ డివిజన్ భగత్‌సింగ్ కాలనీ ప్రాంతాలను సిపిఎం రాష్ట్ర నాయకత్వం సందర్శించింది. పునరావాస కేంద్రంలో తలదాచుకోని ఉన్న తుఫాన్ బాధితులకు జిల్లా యంత్రాంగం సకాలంలో భోజన సదుపాయం కల్పించడం లేదని, కనీసం విద్యుత్తు సౌకర్యం లేకుండా, తాగేందుకు నీటిని సైతం సరఫరా చేయకపోవడాన్ని గుర్తించి గాంధీగిరిజన కాలనీలో సిపిఎం రాష్ట్ర నాయకత్వం, జిల్లా కమిటీ సభ్యులు సంయుక్తంగా ధర్నా చేపట్టారు. పునరావాస కేంద్రంలో పసిబిడ్డలు, మహిళలు, వృద్ధులకు జిల్లా యంత్రాంగా కనీస వసతులు కల్పించకపోగా తమ ఇళ్లకు వెళ్లిపోవాలనడం ఎంత వరకు న్యాయమంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, కె. ఉమామహేశ్వరరావు లు మాట్లాడుతూ నగర నియోజకవర్గ పరిధిలో అనేక ప్రాంతాలు తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాల వల్ల జలమయమయ్యాయన్నారు. గతంలో తుఫాను సంభవించిన సమయంలో ప్రజలు ఇంతటి ఇబ్బందులు ఎదుర్కోలేదని, ఈ ప్రభుత్వ హాయంలో గత మూడు రోజుల నుండి కరెంటు లేక, తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు దొరక్క ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తుపాను బాధితులను పునరావాస కేంద్రాలకు తలరించి వారందరికీ భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నామని ఒకపక్క ముఖ్యమంత్రి ప్రకటనలు చేస్తుంటే గాంధీ గిరిజన కాలనీలో తుపాన్ బాధిత కుటుంబాల్లో ఏ కుటుంబాన్ని ప్రశ్నించినా కరెంటు లేదని, భోజనం లేదని, కనీసం తాగేందుకు నీరు కూడా లేదంటూ వాపోతున్నారన్నారు. కేవలం పునరావాస శిబిరాలకే ఆహారం పంపిణీ చేశారన్నారు. నీట మునిగిన ఇళ్లను సామాన్లను వదిలిపెట్టి శిబిరాలకి రాలేక పస్తులతో పూట గడుపుతున్నారన్నారు. బాధితులు అందరికీ భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి తన ఛాంబర్ వదిలి బయటకు రావాలని, తుఫాను బాధిత ప్రాంతాలలో పర్యటిస్తేనే పరిస్థితి అర్థం అవుతుందన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో ఫోన్లో మాట్లాడానని చెబుతున్నారని తెలిపారు. మిచాంగ్ తుపాను కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసేందుకు సరిపడా నిధులు విడుదల చేసే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం రూ.5వేల కోట్లు తక్షణసాయం కింద మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నీట మునిగిన ఒకొక్క బాధిత కుటుంబానికి రూ. 5 వేలు, నిత్యవసర సరుకులు, బియ్యం తక్షణ సహాయంగా అందించాలని డిమాండ్ చేశారు. పాక్షికంగా దెబ్బతిన్న ఒకొక్క ఇంటికి రూ. 10 వేలు, పూర్తిగా పడిపోయిన ఒక్కొక్క ఇంటికి రూ.25వేల సహాయంగా అందించాలన్నారు. పెన్నా నది పరివాహక ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సంతోషకరమని, అయితే ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రతి ఇంటికి పట్టాలు ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రక్షణగోడ నిర్మాణం పనులు ప్రారంభించక ముందు వరదలు వస్తే ఈ ప్రాంతం ముంపుగా గురవుతుందని, ఇక్కడ నివాసాలకు పట్టాలు ఇవ్వలేమని గతంలో జిల్లా అధికారులు పేర్కొన్నారని, రక్షణ గోడ నిర్మిస్తున్నారు కాబట్టి పట్టాలు పంపిణీ చేయాలన్నారు. హౌసింగ్ రుణం కింద రూ.5 లక్షలు అందజేసి శాశ్వత పక్కా గృహ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా చిన్నపాటి వర్షానికి ఈ ప్రాంతం ప్రతి సందర్భంలో ముంపుకి గురవడం జరుగుతుందని శాశ్వత పరిష్కారానికి వర్షపు నీరు వెళ్లేందుకు ప్రధాన డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు సహాయం అందని పక్షంలో సిపిఎం కార్యకర్తలు ముందుండి సహాయక చర్యలలో పాల్గొంటామని, బాధితులకు సహాయం అందేంతవరకు పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జిల్లా నాయకులు జి.నాగేశ్వర రావు, షేక్ మస్తాన్‌బీ, దయాకర్, నగర నాయకులు పి. సూర్యనారాయణ, బీపీ నరసింహ,కత్తి పద్మ, మూలం ప్రసాద్, నక్క వెంకటేశ్వర్లు, షేక్ జాఫర్, మల్లీశ్వరి తదితరులున్నారు.



కాలనీవాసుల సమస్యలను తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు



తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో సిపిఎం నేతల పర్యటన

ప్రజాశక్తి-కావలి రూరల్

మిచాంగ్ తుపాను వల్ల పట్టణంలో ఇబ్బందులు పడుతున్న బుడంగుంట గిరిజన కాలనీ, శివరామ సుబ్బయ్య కాలనీ, చెరువు కట్ట కాలనీ మరికొన్ని కాలనీలో సిపిఎం నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివసించే ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మిచాంగ్ తుపాను వల్ల పట్టణంలో పేదలు నివసించే కాలనీలో నీళ్ల చేరి పూరిళ్లు కొన్ని పడిపోయి రహదారులు సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు కొన్ని కాలనీల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారని, వారికి భోజనాలు మాత్రమే పెట్టి ఇళ్లకు పంపారన్నారు. ప్రభుత్వం మాత్రం పునరావాస కేంద్రాలలో ఉండే వారిని ఇళ్లకు పంపే అప్పుడు కుటుంబానికి రూ.2500, ఒకరికి రూ.1000, 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు ఇచ్చి ఇళ్ళకు పంపించాలని తెలిపిందన్నారు. అధికారులు మాత్రం బాధితులకు ఏమి ఇవ్వకుండా పంపించడం చాలా దారుణమన్నారు. కూలిపోయిన ఇళ్లకు రూ.10వేలు వంతున ఇవ్వాలని ప్రభుత్వం చెబుతుందని, ఇప్పటి వరకు అధికారులు పూర్తి సహాయం అందిచలేదన్నారు. ప్రజా సమస్యలు అధికారులు పట్టించుకోవట్లేదని ఇప్పటికైనా మిచాంగ్ తుపాన్ వల్ల పట్టణంలో పేదలు నివసించే ప్రాంతాలలో ఇల్లు కూలిపోయిన వారికి రూ.25వేలు, పాక్షికంగా దెబ్బతిన్న వారికి రూ.10వేలు, కుటుంబానికి 50కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు బట్టలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్ర మంలో సిపిఎం నాయకులు వై.కృష్ణ మోహన్, బి.కృష్ణ, పి.సుబ్రమణ్యం, కె.చెన్నయ్య తదితరులున్నారు.

సహాయక చర్యలు



ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని మహ్మదాపురం పంచాయతీ పరిధిలోని గొల్లపల్లి సంగంలో బుధవారం సర్పంచ్ జయంపు నారాయణమ్మ బ్లీచింగ్ చల్లించారు. తుపాన్ ప్రభావిత ప్రాంతంలో పర్యటించిన ఆమె సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మురుగునీరు రోడ్డు నిలిచి ఉండడం వల్ల మలేరియా, డెంగీ తదితర వ్యాధులు సంభవిస్తాయని, కావున నివారణ చర్యల కింద బ్లీచింగ్ చల్లించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ కాలనీలో కమిషనర్ పరిశీలన



ప్రజాశక్తి-కావలి : మిచాంగ్ తుపాను వల్ల నీట మునిగిన వికలాంగుల కాలనీని కావలి మున్సిపల్ కమిషనర్ బుధవారం సందర్శించారు. జలమయమైన వికలాంగుల కాలనీ వాసులకు తక్షణ సహాయం అందించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వెంటనే నీటిని బయటికి కొట్టడానికి ప్రోక్లైన్ సహాయంతో కాలువలు తీయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. వికలాంగుల కాలనీలో గత మూడు రోజులుగా నీరు చేరి పూర్తిగా జలమయమైన తమను ఎవరూ పట్టించుకోలేదని వికలాంగు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు లేక తాగునీరు లేక తినడానికి తిండి లేక అవస్థలు పడ్డామని కమిషనర్‌కి మొరపెట్టుకున్నారు. రోడ్లు కరెంటు స్థంభాల ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, సుమిత్ర, చిట్టెమ్మ, మల్లేశ్వరి, అంజలి, జిలేఖ, సంధ్య, అమ్ములు, తదితరులు పాల్గొన్నారు.

నీటమునిగిన జెడ్‌పి హైస్కూల్

ప్రజాశక్తి-సంగం : మండలం అన్నారెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ జలదిగ్బంధంలో ఉంది. తుపాన్ ప్రభావంతో రెండు మూడు రోజులు కురిసిన భారీ వర్షాలకు పాఠశాల ప్రాంగణంలో భారీగా వర్షం నీరు చేరింది. దాంతో పాఠశాలలోకి వెళ్లాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాల అవరణం అంతా భారీగా వర్షం నీరు చేరడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఎటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. త్వరగా వర్షపు నీరు తొలగించాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు.

పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు



ప్రజాశక్తి-దగదర్తి : మిచాంగ్ తుపాను వస్తుందని ముందస్తు చర్యలు చేపట్టాలంటూ జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేసిన ఇరిగేషన్ అధికారులు మాత్రం చెరువులకు గండిపడినా పట్టించుకోకపోవడం చూస్తే నిమ్మకునీరెత్తినట్టు ఎవరు వ్యవహరిస్తున్నారని గ్రామస్తు లు వాపోతున్నారు. మండలంలో పెద్దపుతేడు పంచా యతీలోని సంబంధించిన చెరువు తుపాను సుమారు 40 చోట్ల గండి పడే అవకాశం ఉన్న ఇరిగేషన్ అధికారులు ఇంతవరకు పట్టించుకోలేదని రైతులు వాపోతున్నారు. ఈ చెరువు కింద సుమారు 2000 ఎకరాలకు నీరందిస్తుందన్నారు. 300 ఎకరాలకు పొలాల్లోకి ఎరువులు ఎత్తుకొని పోవాలంటే చెరువు కట్టమీద పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రైతులు పొలాల్లోకి వెళ్లాలంటే బాటలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టి సారించి చెరువును మరమ్మతులు చేపించాలని చెరువు ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు.

నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలి



దెబ్బతిన్న అరటిపంటను చూపుతున్న చెంచలబాబు

ప్రజాశక్తి-ఉదయగిరి : మిచాంగ్ తుపాన్‌తో నష్టపోయిన రైతుల పంటలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని టిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక మండలాలలో వరి పొలాలు నారుమళ్లు కోతకు వచ్చిన పైళ్లు అరటి, బొప్పాయి పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని రాష్ట్రంలోని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా సహాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి పండించిన రైతులకు హెక్టార్‌కు రూ.30వేలు అరటి తోటలో నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ.40వేలు నష్టపరిహారం చెల్లించి బ్యాంకు రుణాలను రీషెడ్యూల్ చేసి వరి రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలు సరఫరా చేయాలన్నారు. అనంతరం జిల్లాలో పలు ప్రాంతాలలో ఆయన సుడిగాలి పర్యటన చేసి నష్టపోయిన పంటలను పరిశీలించారు.

దెబ్బతిన్న పంటలు పరిశీలన

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి సబ్ డివజనల్ పరిధిలోని ఉలవపల్ల, నారాయణపురం, అనంతవరం, కావలి మండల పరిధిలోని మద్దురుపాడు గ్రామాలలో మిచాంగ్ తుపాన్ వల్ల నష్టపోయిన పంటలను ఉద్యానశాఖ అధికారి ఎం.సుధామయి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిచాంగ్ తుపాన్ వల్ల కలిగిన అధిక వర్షపాతం వల్ల 205 హెక్టార్‌లో ఉద్యాన పంటలకు నష్టం అయినట్లు ప్రాథమిక అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సూర్య, హార్టికల్చర్ అసిస్టెంట్ సృజన, నారాయణపురం, ఎంపిటిసి, రైతులు పాల్గొన్నారు.

జెసిఎస్ కన్వీనర్ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆత్మకూరు రూరల్ జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని కార్యాలయంలో ఎంఎలఎ మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కష్టాల్లోనూ, ఆనందంలోనూ తానూ భాగస్వామినవుతానని ఆత్మకూరు ఎంఎలఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి వల్లభనేని రాజేంద్రతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్మశానం ఏర్పాటుకు స్థల పరిశీలన



స్థల పరిశీలన చేస్తున్న తహశీల్దారు

ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య సమక్షంలో బుధవారం స్థలపరిశీలన చేశారు. స్థానిక అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వచ్చిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి స్థానికులు శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని అభ్యర్ధన మేరకు తహశీల్దారును ఆదేశించి స్థల పరిశీలన చేసే శ్మశాన వాటికను చూపించాలన్నారు. వెంటనే స్పందించిన తహశీల్దార్ తమ సిబ్బందితో 159 సర్వే నెంబర్‌ను పరిశీలించి ఆ స్థలాన్ని వారి కేటాయించారు. వెంటనే స్పందించిన సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి కాలనీవాసులు అభినందనలు తెలిపారు.

పొగాకు పంట పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : డిసిపల్లి పొగాకు బోర్డు పరిధిలో మిచాంగ్ తుపాన్ ప్రభావంతో దెబ్బతిన్న పొగాకు పంటను బుధవారం పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ లక్ష్మణరావు పరిశీలించారు. మండలంలోని గుండె మడకల, గండ్లవీడు, భైరవరం, ముస్తాపురం, డి.సి.పల్లి గ్రామాలలో సందర్శించి రైతులకు సూచనలు, పొగాకు పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పంట వేసిన పొలాలలో నీరు లేకుండా చూడాలన్నారు. వేలం నిర్వహణాధికారి రాజశేఖర్, బోర్డు సిబ్బంది రైతులు ఉన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళులు



ప్రజాశక్తి-మర్రిపాడు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ వి.ఆనంద్‌రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, వారికోసం రాజ్యాంగంలో విద్యతో పాటు వారికి సరైన హక్కులను కల్పించారన్నారు. అంబేద్కర్ గొప్ప ఆర్థిక వ్యవస్థ న్యాయనిపుణుడు రాజకీయవేత్త అలాగే సంఘసంస్కర్త అని, ఆయన జీవితాంతం దళిత జాతి సంక్షేమం స్వేచ్ఛ కోసం కృషి చేసి సమాజంలో వివక్షకు వ్యతిరేకంగా ప్రచారాన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర, జూనియర్ అసిస్టెంట్ రవి, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బుధవారం తహశీల్దారు ఎన్.మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడకలను నిర్వహించారు. సిబ్బందితో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు నరసారెడ్డి, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి దుద్దుకూరి రమేష్ నాయుడు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవనంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశంలోని బడుగు బలహీన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించిన మహనీయుడని కొనియాడారు. నేడు బాబాసాహెబ్ ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉందన్నారు. అనంతరం తుపానులో నష్టపోయిన రైతాంగానికి వరి పంటకు రూ.50వేలు, మిర్చి పంటకు రూ.లక్ష నష్టపరిహారం కింద ప్రభుత్వం తక్షణ మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక జిల్లాగా గుర్తింపు ఒకటే పరిష్కారమని ఉదయగిరి ప్రత్యేక జిల్లా డిమాండ్‌కు తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీతారామపురం మండలం కన్వీనర్ కానాల హజరత్, మాజీ ఎంపిపి బాలయ్య, నాయకులు గురవయ్య, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్‌కు ఘనమైన నివాళు లర్పించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా న్యాయవాదులు ఆయన చిత్ర పటానికి నివాళు లర్పించి న్యాయశాఖ మంత్రిగా, ఆయన చేసిన సేవలు, రాజ్యాంగం పరిరక్షణ, బుడుగు బలహీన వర్గాలకు ఆయన కల్పించిన హక్కులను గుర్తు చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఎం.జయ ప్రకాష్, న్యాయ వాదులు ఎస్.ఎక్స్. కెనడీ, వై.వెంకటేశ్వర్లు, ప్రసన్న కుమార్, నరసింహారావు, సాయి ప్రసాద్, రామక్రిష్ణ శర్మ, శ్రీనివాసులు, జయలక్ష్మి, న్యాయ వాదులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : జనసేన పార్టీ కాపుసంక్షేమ సేనల ఆధ్వర్యంలో, బుధవారం కావలి బ్రిడ్జి సెంటర్లోని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లు అర్పించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మును వెంకటసుబ్బయ్య, కాపు సంక్షేమ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి కొణిదల సందీప్, కెఎస్ఎస్ కావలి అధ్యక్షులు సాదు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, ప్రధాన కార్యదర్శి పాలడుగు వెంకటేశ్వరరావు, కాపుపెద్దలు తోట శేషయ్య, రైల్వే ప్రసాదరావు, అమిరిశెట్టి సుబ్బారావు, ఆనాల బ్రహ్మాయ్య, కొప్పోలు లక్ష్మి, హేమలత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘం నాయకులు టి.కృష్ణ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు, మస్తాన్ యాదవ్, శ్రీనివాస్ చౌదరి, వైసిపి నాయకులు పెరుమాళ్ల రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మండలంలో అంబేద్కర్‌కు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని గుండాలమ్మపాలెంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షుడు చింతల శ్రీనివాసులు, సభ్యులు దొడ్ల వెంకటరమణయ్య, కాకాని శ్రీధర్, పానేటి శ్రీనివాసులు, కట్టా మాధవయ్య, పి.వెంకటేశ్వర్లు, పర్వతాల శ్రీనివాసులు, పి.సుబ్రమణ్యం పాల్గొన్నారు. గౌతమ్ నగర్లో.. మండలంలోని గౌతమ్‌నగర్ సర్పంచ్ నాగిరెడ్డి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుక బుధవారం నిర్వహించారు. సర్పంచ్ సునీల్ కుమార్, దళిత నేతలు ఎల్లు జనార్ధన్, ఎస్.జయదేవ్, జీ.విజయకుమార్, చిన్నయ్య, తిరుపాలు, చెన్నయ్యలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : భారత రాజ్యాంగ నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయనకు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బిజ్జం కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు స్వర్ణ కొండయ్య, పార్లమెంట్ ఎస్‌సిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి బొగ్గవరపు వేణు, నియోజకవర్గ తెలుగు యువత సెక్రటరీ కొప్పోలు కొండలరావు, సర్పంచులు వెంగపనాయుడు, మాధవ, యూనిట్ ఇన్‌ఛార్జి ఊస మాల్యాద్రి, కర్నాటి ప్రభాకర్, మండల ఐటిడిపి కన్వీనర్ తోకల జయరాం, కార్యకర్తలు పాల్గొన్నారు.




ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని, ఆయన అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడవాలని ఎంఎలఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎంఎలఎ మేకపాటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో అంబేద్కర్ కీలకపాత్ర పోషించారన్నారు. జీవితాంతం అణగారిన వర్గాల కోసం పోరాడి, వారికి అశాజ్యోతిగా నిలిచారన్నారు.

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఒ వెంకట సుబ్బయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామిరెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ మనోహరరెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త మాలకొండారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని నివాళులర్పించారు. ఎం.ఇ.ఒ మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు ఆయనను పరిచయం చేయక్కర్లేదని, అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని తెలిపారు. అంటరానితనంపై ఆయన సమరశంఖం పూరించారని, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని అన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ విఆర్ సెంటర్ నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాలలు వేసి జనసేన పార్టీ తరపున ఘన నివాళులర్పించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడారు.కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, వర, మౌనిష్, కేశవ కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సిటీ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, ఖలీల్, షాజహాన్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కావలి : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద అధిక సంఖ్యలో పాల్గొన్న టిడిపి శ్రేణుల సమక్షంలో ఘనంగా నివాళు లర్పించారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి జోహార్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. అనంతరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించిన ఆ మహానుభావుడి ఆశయాలను టిడిపి శ్రేణులు ఎల్లప్పుడూ ఆచరిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పొట్లూరు శ్రీనివాసులు, నల్లమోతు శ్రీనివాసులు, గుత్తికొండ కిషోర్‌బాబు, సిహెచ్. శ్రీనివాసులు, జ్యోతిబాబురావు, అక్కిలిగుంట సూర్యప్రకాష్ రావు, వల్లేరి వెంకట కిరణ్ కుమార్, దేవకుమార్, మొగిలి కల్లయ్య, ఇనాయత్ హుస్సేన్, ఎస్.కె. మస్తాన్, కుల్లూరు అశ్విని, మంచాల ప్రసాద్, సురేంద్ర తదితరులున్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి ఘన నివాళులర్పించారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవనంలో ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయుడని ఆయన రచించిన రాజ్యాంగమే నేటికీ దిక్సూచిక పనిచేస్తుందన్నారు. అనంతరం ఇందిరానగర్ ఎస్‌టి కాలనీ పలు కులాలకు సంబంధించిన శ్మశాన వాటిక ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఇందిరమ్మ ఇళ్లు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని, వర్షాకాలం నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, నూతన భవనాలు ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. అంబేద్కర్ భవనం శిథిలావస్థకు చేరిందని నూతన భవనం ఏర్పాటు చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు బాల గురవయ్య వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ ఎస్దాని ఉప సర్పంచ్ ముత్తుజ సర్పంచ్ గౌస్ మహుద్దీన్, ఎంపిటిసి సుభహాన్ మాజీ జెడ్‌పిటిసిలు శ్రీనివాసులు రెడ్డి, అశోక్ కుమార్, ఎపి ఎంఆర్‌పిఎస్ నాయకులు ప్రసాద్, ఇత్తడి రమణయ్య, పెంచలయ్య, నాయకులు పాల్గొన్నారు.